www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 14 జనవరి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



భోగి మంటలో చీకటి జిఒ ప్రతులు దగ్ధం

నెల్లూరులో టిడిపి జిల్లా కార్యాలయం ఎదుట సంక్రాంతిని పురస్కరించుకని భోగి మంట వేస్తున్న టిడిపి ముఖ్య నేతలు అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, జెన్ని రమణయ్య తదితరులు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ చీకటి జిఒ ప్రతులను దగ్ధం చేశారు.

ఉదయగిరి వైసిపిలో సయోధ్య..

'మేకపాటి'తో కలిసిన అసమ్మతి నేతలు - ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి కీలక బాధ్యత

ఉదయగిరి నియోజకవర్గంలోని వైసిపిలో సయోధ్య కుదిరింది. జిల్లా అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జిల్లాపై తన ముద్ర వేసుకుంటున్నారు. ఇప్పటి వరకు వ్యాపారవేత్తగా ఉన్న ఆయన పూర్తి స్థాయి రాజకీయ నేతగా మారుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో నెల్లూరు పార్లమెంట్ నుంచి లోకసభకు పోటీ చేస్తున్నారు. వైసిపిలో తీవ్రమైన విభేదాలున్న ఉదయగిరి, కావలి, నెల్లూరు సిటీలో గ్రూపు తగాదాలను సర్దుబాటు చేసి, తన సత్తా చాటుకుంటున్నారు. ఉదయగిరిలో నెలకొన్న పార్టీ విభేదాలను సర్దుచేసుకునే పనిలో ఉన్నారు. కావలి, నెల్లూరు సిటీపై దృష్టిపెట్టినట్లు తెలిసింది. తాను గెలవడంతోపాటు, జిల్లాలో ఎక్కువ స్థానాల్లో గెలవాలనే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

ఉదయగిరిలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి కార్యక్రమంలో పాల్గొంటున్న అసమ్మతినేతలు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి : వైసిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పోటీకి సిద్ధమయ్యారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో పోటీ చేస్తున్నారు. వైసిపిలో నెలకొన్న గ్రూపు తగాదాలను పరిష్కరించి , అందరినీ తాటిపైకి తీసుకురావడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి రాజారెడ్డికి వ్యతిరేకంగా అక్కడ ఇప్పటి వరకు చేజర్ల సుబ్బారెడ్డి, గురవారెడ్డి, అల్లూరురాజు , మెట్టుకూరు ధనుంజయరెడ్డి, చలమారెడ్డి పనిచేశారు. పలుమార్పులు వీరి మధ్య సయోధ్య కుదర్చడానికి ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. తాజాగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపిగా పోటీ చేస్తుండడంతో అందరి నేతలతో మాట్లాడి సయోధ్య కుదిర్చినట్లు తెలుస్తోంది. చలమారెడ్డి మినహా మిగిలిన నేతలు శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గంలో నిర్వహించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సమావేశాలకు హాజరయ్యారు. ఒకే చోట అందరు నేతలు కలిసి మెలిసి తిరగడంతో ఉదయగిరి వైసిపిలో నూతనోత్సాహం కనిపిస్తోంది. ఇప్పటి వరకు నువ్వా, నేనా అన్నట్లు పనిచేసిన ఉదయగిరి నేతలను వేమిరెడ్డి సయోధ్య కుదర్చడంతో వివాదం సర్దుమణిగిందని భావిస్తున్నారు. చలమారెడ్డిని దగ్గర చేర్చే పనిలో ఉన్నారు. కావలి నియోజకవర్గంలో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మన్నెమాల సుకుమార్‌రెడ్డి మధ్య తీవ్రమైన విభేదాలు కొనసాగుతున్నాయి. వైసిపి అధిష్టానం పలుసార్లు సర్దుబాటు చేసే పనిచేసినా ఫలితం దక్కలేదు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకున్నట్లు తెలిసింది. వీరిద్దరిని కూర్చోబెట్టి సయోధ్య కుదిర్చే పనిలో వేమిరెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో పార్టీకి విజయా అవకాశాలు రావాలంటే ఈ ఇద్దరు నేతలు కలవాల్సి ఉండడంతో ఆ బాధ్యతలు వేమిరెడ్డి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏ క్షణమైన ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండడంతో నేతలు, కార్యకర్తలను సయోధ్య చేసే పనిలో వేమిరెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు తన వ్యాపారాలు చూసుకుంటూ ఎవరితోనూ పెద్దగా మాట్లాడని ఆయన ప్రస్తుతం ప్రజలతో మమేకం అవుతున్నారు. సాయమని తన వద్దకు వచ్చే వారికి సొంత నిధులతోపాటు, సిఎం రిలీఫ్ ఫండ్ ఇప్పిస్తున్నారు. నెల్లూరు నగరంలో ఎంఎల్ఎ అనిల్‌కుమార్‌యాదవ్ , రూప్‌కుమార్‌యాదవ్ మధ్య నెలకొన్న విభేదాలను అధిష్టానమే సర్దుబాటు చేయలేక పోయింది. ముఖ్యమంత్రి చెప్పినా ఇద్దరు నేతలు కయ్యానికి కాలు దువ్వుతు న్నారు. ఈనేపథ్యంలో విపిఆర్ రాజీకీయం పని చేస్తుందా లేదా చూడాలి. మరోవైపు ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత , పార్టీ నేతల మధ్య నెలకొన్న విభేదాలను వేమిరెడ్డి చక్కపెట్టి, జిల్లాలో వైసిపిని గట్టెస్తారో లేదో చూడాలి.

క్యాలెండర్లు ఆవిష్కరణ

నెల్లూరు : ఎసి సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మస్తాన్ బాషా యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించారు. డాక్టర్ మస్తాన్ బాషా మాట్లాడారు. ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ గంగాధర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం బ్రాంచ్ ప్రెసిడెంట్ డాక్టర్ నరేంద్ర, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి డాక్టర్ వి .కళారాణి , యూనియన్ గౌరవ అధ్యక్షులు నరమాల సతీష్ కుమార్, బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు కమ్మటి శ్రీనివాసులు ,షేక్ సంధాని భాష, ప్రభుత్వ శానిటరీ సూపర్వైజర్లు పార్ధసారథి,ఉరూజ్, తిరుపతి, కార్యవర్గ సభ్యులు సుష్మ, అనీష్, అమీర్జాన్, రమేష్ రాజు, సుమన్,పెంచల రెడ్డి,రవి పాల్గొన్నారు.

కందుకూరు :షారోన్ హెూలీ చర్చి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా ముద్రించిన క్యాలెండర్‌ను కందుకూరు కోటారెడ్డి భవనంలో అడ్వకేట్ ఆఫీస్‌లో ఆవిష్కరించారు. న్యాయవాది, జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్ప వరపు కిషోర్ మాట్లాడారు.

శ్మశానాలు ఏర్పాటు చేయాలి

గుడ్లూరు :రామాయపట్నం పోర్టు నిర్వాసిత గ్రామాలైన మొండి వారి పాలెం ఆవుల వారి పాలెం గ్రామాలను శుక్రవారం నిర్వాసిత పోరాట కమిటీ నాయకులు జి వెంకటేశ్వర్లు ఎన్ వెంకటేశ్వర్లు ఇరువురి బ్రహ్మయ్య తదితరులు సందర్శించారు. కాలనీలు ఏర్పాటై ఏడాది గడిచినప్పటికీ, శ్మశానాలు ఏర్పాటు చేయకపోవడం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. తమకు వెంటనే స్మశాన స్థలం ఏర్పాటు చేయాలని నిర్వాసితులు నాయకులకు వివరించారు.

చోరీ కేసులో నిందితులు అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి

నెల్లూరు : వ్యసనాలకు బానిసైలన తొమ్మిది మంది ముఠా ఇటీవల నెల్లూరులో దారి దోపిడీకి పాల్పడింది. పక్కా ప్రణాళికతో రెక్కీ నిర్వహించి బంగారు నగలను ఒంటరిగా తీసుకెళ్లి అంగళ్లకు వేసే వారిని లక్ష్యంగా చేసుకుని దోపిడీకి పాల్పడ్డారు. ఈ కేసులో నింది తులను పోలీసులు అరెస్టు చేశారు. వివరాల మేరకు ఈ నెల 6న నగరంలోని జాయాలూక్కాస్ షోరూమ్‌కు కూత వేటు దూరంలో బైక్‌పై వెళ్తున్న పి. హరికోటేశ్వర రావు, సోదరుడు చంద్రశేఖర్‌లను ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి ఢీ కొట్టి కిందపడే విధంగా చేశారు. దీంతో వారి వద్దనున్న బ్యాగులోని 1758 గ్రాముల బంగారు ఆభరణాలు, నగదును అపహరించారు. దీనిపై బాధితులు బాలాజీనగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ఎస్‌పి (క్రైమ్) ప్రసాద్ నేతృత్వంలో నగర డిఎస్‌పి డి.శ్రీనివాసులరెడ్డి పర్యవేక్షణలో బాలాజీనగర్ ఎస్‌ఐ ఎల్.వీరానాయక్ ఆధ్వర్యంలో సిసిఎస్ సిఐ సిహెచ్ కోటేశ్వరరావు, ట్రాఫిక్ సిఐ వేమారెడ్డి, ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారం భించారు. సాంకేతిక ఆధారంగా , సిసి కెమో రాలో లభ్యమైన వీడియోను ఆధారంగా చేసుకొని చిల్లకూరు మండలం, కోట క్రాస్ రోడ్డు ప్రాంతంలో అను మాన స్పందంగా కనిపించినవారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణంలో దోపిడీతో సంబంధం ఉన్న నాయుడుపేట మండలం, అన్నమేడు గ్రామ ప్రాంతానికి చెందిన బల్లి వెంకటేశ్వర్లు, బల్లి తిరుపాల్, ఓజిలి మండలం, పున్నెపల్లి గ్రామానికి చెందిన బొచ్చు నాగేంద్రబాబు,వాకాడు మండలం, కొండాపురం గ్రామానికిచెందిన కలపాటి సుబ్రహ్మణ్యం, కోట మండలం, చిట్టేడు గ్రామానికి చెందిన వడ్డి జగదీష్, ననిమేల నరేంద్ర, మణిమేల పాపయ్య, కోనేటి వంశీ, కోటమండలం, విద్యానగర్, కొత్త పాళెం ప్రాంతానికి చెందిన పెనేటి మన్దీప్ అను తొమ్మిది మంది పోలీసులు అదుపులోకి తీసు కున్నారన్నారు. వారు ఉపయోగించిన కారు, బైక్; 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించడంలో ప్రతిభను కనపరిచిన పోలీస్ సిబ్బందికి ఎస్‌పి అభినందించి రివార్డులు అందజేశారు.

పారిశుధ్య కార్మికులకు కానుక

నెల్లూరు డెస్క్: పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని కోరుకుంటాని, కానీ ఆ పరిశుభ్రత కోసం పని చేసే కార్మికులను ఆదుకోవాల్సిన అవస రముందని సింహపురి హాస్పిటల్ డాక్టర్ జి.దయాకర్ రావు పేర్కొన్నారు. నెల్లూరు వేదయపాలెంలోని సింహపురి హాస్పిటల్లో ఆయన పారిశుధ్య కార్మి కులకు కానుక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల శ్రమను గుర్తిం చాలన్నారు. పరసరాల పరిశుభ్రత ఉంటనే రోగాల భారినపడకుండా జనం ఉంటారన్నారు. వారి శ్రమను గుర్తించాలన్నారు.

ఆవకాయ పచ్చళ్ల షాపు ప్రారంభం

నెల్లూరు డెస్క్: నగరంలోని బి. వి నగర్ పాత నుడా ఆఫీసు ఎదురుగా శనివారం ఆవకాయ ఎక్స్ప్రెస్ రిటైల్ అవుట్ లెట్ షాప్ ప్రారం భోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగ వ్యాపార వేత్త, రాష్ట్ర హోటల్ అసోసి యేషన్ ఉపాధ్యక్షులు, 25 కళా సంఘాల అధ్యక్షులు మరావతి కస్తూరెడ్డి అతిథిగా హాజర హాజరై ప్రారంభించారు. రుచికరమైన ఊరగాయలను , కారం పొడులు, చిరుతిళ్లు మన నెల్లూరు ప్రజలకు అందిం చడానికి, పరిచయం చేయడానికి ఆవకాయ్ ఆవకాయ ఎక్స్ప్రెస్ రిటైల్ అవుట్ లెట్ షాప్ మురళి ప్రారంభించడం సంతోషకరమన్నారు. పెనుబల్లి బాబు నాయుడు, గౌరవ అతిథికిలారి వెంకట స్వామి నాయుడు. అవెన్యూస్ స్కూల్ కరస్పా ండెంట్ కష్ణ చైతన్య పెనుబల్లి, బంధుమిత్రులు, శ్రేయో భిలాషులు హాజరై మాట్లాడారు.

'ప్రకాశం' సిబ్బందికి దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం పండుగ వాతావరణ నెలకొంది. యాజ మాన్యం, సిబ్బంది తరతమ బేధాలు మరచి కొలహాలంగా పండుగ వాతావరణాన్ని ఆస్వాదించారు. యాజ మాన్యం ముందస్తు ప్రణాళిక తో తెప్పించిన నూతన వస్త్రాలను కరెస్పాండంట్ కంచర్ల రామయ్య కుటుంబం చేతుల మీదుగా అందజేశారు. సిబ్బందిని కుటుంబ సభ్యులు గా భావించి ప్రతి ఏటా దుస్తులు పంపిణీ చేయడం రామయ్య ఆనవాయితీగా చేస్తున్నారు. అనంతరం సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రవి కుమార్ మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వరపర్ల హరిబాబు, జి.ప్రసాద్,ఏ.ఓ డి.కొండల రావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి -పొదలకూరు : సంక్రాంతిని పురస్కరించుకుని కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని సిఐ రాంబాబు హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఎస్.ఐ మస్తాన య్యతో కలిసి మీడియాతో మాట్లాడారు.

వేతనాలు పెంచిన రోజే పండుగ

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె - సంతకాల సేకరణ ప్రారంభం

నెల్లూరులో సంతకాల సేకరణను ప్రారంభిస్తున్న పిపిసి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరరావు

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ఉలవపాడులో..

కందుకూరులో..

ప్రజాశక్తి -నెల్లూరు : సిఎం జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో చేసిన హామీ మేరకు అంగన్‌వాడీల వేతనాలు పెంచిన రోజే వారికి నిజమైన సంక్రాంతి పండుగ రోజు అని సిఐటియు, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. శనివారం నగరంలోని కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీల 24 గంటల రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ 33 రోజులుగా అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేస్తున్నారన్నారు. ఇప్పటికే 5 సార్లు నాయకులను ప్రభుత్వం చర్చలకు ఆహ్వానిం చిందని, అయితే ఈ చర్చల్లో అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ప్రతినిధులు సుముఖతను తెలియజేయక పోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17వ తేదినాటికి కోటి సంతకాల సేకరణ చేసి తాడేపల్లిలోని సిఎం ప్యాలెస్‌కు పంపించాలని లక్ష్యంగా నిర్ణయిం చుకున్నామన్నారు. అందులో భాగంగా జిల్లాలో అన్ని గ్రామాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించి సుమారుగా 5 లక్షల సంతకాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ రెహనాబేగం మాట్లాడుతూ క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలను అంగన్‌వాడీలు నిరసన దీక్షా శిబిరంలోనే నిర్వహిం చుకున్నామని, సంక్రాంతి పండుగను ఇక్కడే నిర్వహిం చుకుంటామన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాతమ్మ పాల్గొన్నారు.

కందుకూరు : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శనివారం కందుకూరు పట్టణంలో కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు అధ్యక్షులు రాజేశ్వరి అధ్యక్షత వహించారు. కందుకూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిళ్ళపల్లి మల్లికార్జున కార్యక్రమాన్ని ప్రారంభించి మొదటి సంతకం చేశారు. న్యాయబద్ధమైన అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రాజెక్టు అధ్యక్షురాలు రాజేశ్వరి లాయర్‌కి ధన్య వాదాలు తెలియజేశారు. అంగన్వాడీ ప్రాజెక్టు నాయ కులు సరస్వతి, ప్రభావతి, రాధా, శశికళ,సిఐటియు నాయకులు ఎస్ఎ గౌస్ పాల్గొన్నారు.

ఉలవపాడు : అంగన్‌వాడీల సమ్మె ప్రజా ఉద్యమంగా మారకముందే ప్రభుత్వం చొరవ చూపి పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మె 33వ రోజుకు చేరింది. ఈ ఆందోళనకు సిఐటియు ఉలవపాడు మండల అధ్యక్షులు వాకా లతా రెడ్డి అధ్యక్షత వహించారు. జివిబీ కుమార్ మాట్లాడారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)ఉలవపాడు ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు సిహెచ్ ఇందిరావతి, సిఐటియు లింగసముద్రం మండల కార్యదర్శి బి మార్తమ్మ, వివిధ సెక్టార్ల లీడర్లు సిహెచ్ పద్మ, వరలక్ష్మి, అమీరున్నీసా, కోటేశ్వరి, సిఐటియు మండల నాయకులు కత్తి బుజ్జమ్మ, పి మాంచాలి, వి పోలమ్మ, బి వరలక్ష్మి, శోభకుమారి, సబిత పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : ప్రజలందరికీ ఉమ్మడి ఎంఎల్‌సి తూమాటి మాధవ రావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు భోగ భాగ్యాలనిచ్చే భోగి పండు గను, సర దాలు తెచ్చే సంక్రాంతిని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించాచరు.

ప్రజలందరికీ శుభాకాంక్షలు : ఇంటూరి : కందుకూరు నియోజకవర్గ ప్రజలకు టిడిపి కుటుంబ సభ్యులకు టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు లోగిళ్లలో అతి ముఖ్యమైన పెద్ద పండుగ సంక్రాంతి. ఈ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలని, ప్రతి ఇంట్లో భోగభాగ్యాలు, సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించాచరు.

ఆనందం వెల్లివిరియాలి : కంచర్ల : ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

ఇంటూరి రాజేష్ శుభాకాంక్షలు : కందుకూరు నియోజకవర్గ ప్రజలు సంతోషంగా భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు జరుపుకోవాలి నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

సంతోషాలు నింపే సంక్రాంతి :మానుగుంట : కందుకూరు నియోజకవర్గం ప్రజలకు, వైసిపి కుటుంబ సభ్యులకు ఎంఎల్ఎ ఎం మహీధర్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సమేతంగా సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

'కోటపాటి' శుభాకాంక్షలు : రంగవల్లుల లోగిళ్ళ, పచ్చని తోరణాల వాకిళ్ళ, భోగభాగ్యాల భోగితో ప్రారంభమయ్యి కమ్మని కనుమతో ముగిసే సంక్రాంతి ప్రతిఇంటా నవక్రాంతిని నింపాలని టిడిపి నాయకులు పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్ రావు ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

వెలుగులు నింపాలి : ఎంపిపి :

పెన్నా కృష్ణయ్య
ఎంపిపి

లింగసముద్రం : తెలుగు లోగిళ్లలో అతి ముఖ్యమైన పెద్ద పండుగ సంక్రాంతి. ఆ పండుగ ప్రజల అందరి జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలని లింగసముద్రం మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన అధికారులు, ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

పేదలకు దుస్తులు పంపిణీ

పొదలకూరు : మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్వగ్రామమైన పొదలకూరు మండలం తోడేరు గ్రామ స్తులకు రెండు రోజుల ముందుగానే సంక్రాంతి పండుగ వచ్చింది. మంత్రి కాకాణి కుమార్తె పూజిత శనివారం సాయంత్రం తోడేరు పంచాయతీలోని అన్ని గ్రామాల ప్రజలకు దుస్తులు పంపిణీ చేశారు. ప్రతి ఏటా భోగి పండుగ రోజున తోడేరుతో పాటు ఆ పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో పేదలకు దుస్తులు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో వీటిని అందజేశారు. పూజిత మాట్లాడుతూ పేద వారి కళ్ళల్లో సంతోషం చూసినప్పుడే నిజమైన పండుగ రోజని పేర్కొన్నారు. ఉన్నతమైన వ్యక్తిత్వం గల తల్లిదండ్రులకు తాను బిడ్డగా జన్మించడం గొప్ప వరమని ఎర్కొన్నారు. తోడేరు సర్పంచ్ అలుపూరు పెంచలమ్మ, ఎంపిటిసి స్వర్ణ సుగుణమ్మ, మాజీ ఎంపీటీసీ ఏనుగు శశిధర్ రెడ్డి, మాజీ సర్పంచి రవి, పొదలకూరు ఎంపిటిసి లక్ష్మీ కళ్యాణి, వార్డు మెంబర్ షేక్ అంజాద్ ఉన్నారు.

కందుకూరు అభివృద్ధి కోసం కలిసిరండి : ఇంటూరి

మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు : అడుగడుగునా దోపిడీకి గురై, నాలుగున్నరేళ్లుగా నరకాన్ని చూస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజల తలరాతలు మార్చే బాధ్యత విద్యావంతులు, ఉద్యోగులు, మేధావులపై ఉందని కందుకూరు నియో జకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వెనుకబడిన కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఈ ప్రాంత ప్రొఫెషనల్స్ అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరులోని వెంగమాంబ ఫంక్షన్ హాలులో మీట్ విత్ ప్రొఫెషనల్స్ పేరుతో శనివారం భారీ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని విద్యావంతులు, ఐటి ఉద్యోగులు, గ్రాడ్యుయేట్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ అభిప్రాయాలను నాగేశ్వరరావు తో పంచుకున్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, ముఖ్యఅతిథిగా తెలుగు ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు పొడపాటి తేజస్విని పలువురు నాయకులు పాల్గొన్నారు. నాగేశ్వరరావు, దివి శివరాం మాట్లాడారు. ఐటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి వంశీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొబ్బూరి వెంగళరావు, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు సునీల్, ఐటీడీపీ అధ్యక్షులు షేక్ రసూల్, కందుకూరు నియోజకవర్గ ప్రొఫెషనల్ వింగ్ కోఆర్డినేటర్ పువ్వాడి మౌనిక, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు, మండల పార్టీల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు ఉన్నారు.

వైసిపి అధిష్టానంతో అభిప్రాయ భేదాల్లేవ్..!

-టికెట్ విషయంలో పార్టీ నిర్ణయాన్ని స్వాగతిస్తా..
-మీడియా సృష్టి వల్లనే గందరగోళం
-ఎంఎల్ఎ 'మానుగుంట'



మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు : వైసిపి అధిష్టానంతో తనకు ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం మహీధర్‌రెడ్డి తన క్యాంప్ కార్యాల యంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగు రోజులుగా కందుకూరు వైసిపి టికెట్ విషయంపై వచ్చే వార్తల్లో నిజం లేదని తెలిపారు. ఇదంతా మీడియా సష్టిస్తున్న విభేదాలేనని కొట్టిపారేశారు. టిక్కెట్ అధిష్టానం ఎవరికి ఇస్తుందనే విషయం వేచి చూడాల్సిన అవసరముందన్నారు. పార్టీ ఇంకా కందుకూరు టిక్కెట్ ఎవరికి ప్రకటించలేదనే విషయాన్ని గుర్తించాలన్నారు. మీడియాలో వస్తున్న కథనాలు అధిష్టానం దష్టిలో ఉన్నాయన్నారు. సరైన సమయంలో అభ్యర్థిని ప్రకటి స్తారన్నారు. ఆశావాహులు ప్రతి పార్టీలో ఉండడం సహజమన్నారు.అయితే కొందరు వ్యక్తులు సిఎంను కలిసినట్లు వస్తున్న ఫోటోలలో వాస్తవం ఉందా లేదనేది తెలియాల్సి ఉందన్నారు. వాటిపై పార్టీనే చర్యలు తీసుకుం టుందన్నారు. ఆ ఫోటోలు పాతవిని కొందరు అంటున్న విషయాన్ని గుర్తు చేశారు. మీడియాలో వస్తున్న ప్రతి వార్తను సీరియస్‌గా తాను తీసుకోనని తెలిపారు. కందుకూరు అభివృద్ధి కోసమే తాను ఇన్నేళ్లు పనిచేస్తున్నానని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, టిడిపి నాయకుడు లోకేష్‌ను తిడుతూ మీడియాతో మాట్లాడితేనే టికెట్ ఇస్తామని అధిష్టానం చెప్పినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. వైసిపి టిక్కెట్ ఇవ్వకపోతే ఏం చేస్తారని విలేకర్లు ప్రశ్నించగా ప్రశాంతంగా జీవితం గడుపుతానని స్పష్టం చేశారు. కందుకూరు నియోజకవర్గంలో అభివృద్ధి ఏమీ జరగలేదని తెలుగుదేశం పార్టీ నాయకులు పదేపదే విమర్శలు చేయడంలో వాస్తవం లేదన్నారు. 3500 కోట్ల రూపాయలతో రామాయపట్నం పోర్టు నిర్మాణం జరుగుతున్న విషయాన్ని వారికి తెలియదా అని ప్రశ్నించారు. విమర్శలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని మహిధర్ రెడ్డి సలహా ఇచ్చారు.

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.No.87 / 2019
O.S.No.171 / 2016

నీలం లక్ష్మి - డి. హెచ్.ఆర్.

-Vs-

ఉన్నం లీలమ్మ
మరియు వగైరాలు - జె.డి.ఆర్స్

వేలం ప్రకటన

పై నెంబరు ఇ.పి.లో ఈ క్రింది షెడ్యూలు దాఖలా తాలూకా జె.డి.ఆర్స్ స్థిరాస్తిని శ్రీ కోర్టు వారు **తే19-01-2024** దిన **ఉదయం గం॥ 10.30 నిమిషముల** నుంచి బహిరంగ వేలం జరుపుదురు. కావున ఆసక్తిగలవారు పై తేదీన శ్రీ కోర్టువారి ఎదుట హాజరై క్రింది షెడ్యూలు ఆస్తిని వేలం పాటలో పాడుకోవచ్చునని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు

ప్రస్తుతం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పాత ప్రకాశం జిల్లా, కందుకూరు సబ్-రిజిస్ట్రేషన్, లింగసముద్రం మండలం, లింగసముద్రం గ్రామ సర్వే నెంబరు 92/1, విస్తీర్ణం 720 చదరపు అడుగులకు హద్దులు:- తూర్పు: గంగిరెడ్డి రమేష్ ఇల్లు (ఈ దిశకొలత 20 అడుగులు), దక్షిణం: అడపా రమేష్ ఉమ్మడి భూమి (ఈ దిశకొలత 36 అడుగులు), పడమర : బజారు (ఈ దిశకొలత 20 అడుగులు), ఉత్తరం: బొగ్యం బాలకృష్ణయ్య (ఈ దిశకొలత 36 అడుగులు)

పై నాలుగు హద్దులలోని 720 చదరపు అడుగుల స్థలముకు రాకపోకల హక్కులతో సహా

డి.హెచ్.ఆర్. విలువ: **రూ.24,000/-**
అమీనా విలువ : **రూ.1,50,000/-**
మార్కెట్ విలువ: **రూ.70,400/-**
వేలం తేది: **19-01-2024**

శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్లు
కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 47 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Buchireddypalem, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Patan Imran Khan**
and 4 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Patan Imran Khan,** S/o **Riyaz,** Occ: Business., resident at D.No.3-125, Kappala Daruvu, Tallapudi-524344, Muthukuru, SPSR Nellore District.
Opp-2. **Shaik Gulzara Begum,** D/o **Kadhar Hussain,** Occ: MPHA (F), Primary Health Centre, Dagadarthi, Dagadarthi Mandal, SPSR Nellore District., resident at D.No. 12/3-189, Old Hospital Road, Porlakatta- 524001, Sundharaiah Nagar, SPSR Nellore District.
Opp-5. **Patan Habida Bee,** W/o **Patan Riyaz,** Occ: Business., resident at Kappala Daruvu, Vallur - 524344, Muthukuru, SPSR Nellore District.

పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024**దికి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్‌ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 39 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Bellamkonda Venkateswarlu**
and 6 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Bellamkoda Venkateswarlu,** S/o **Venkaiah,** Occ: Senior Assistant, M.P.U.P School, Mandal Resource Centre, Kuricherlapadu, Venkatachalam Mandal - 524405, SPSR Nellore District., resident at D.No. 25-3-1795, 1st Street, Nethaji Nagar, Podalkur Road, Padmavathi Center- 524004, SPSR Nellore District.
Opp-2. **Peruru Venkata Kiran Kumar,** S/o **Chinna Sri Ramulu,** Occ: School Assistant (Social Studies) M.P.P.U.P. School, Vavileru, Chejerla Mandal - 524341, SPSR Nellore District., resident at D.No. 25-10-530, New Milatary Colony Extention, Vedayapalem - 524004, SPSR Nellore District.
Opp-7. **Bellamkonda Rani,** W/o **Venkateswarlu,** Occ: House Wife., resident at D.No. 25-3-1795, 1st Street, Nethaji Nagar, Podalakur Road - 524004, Padmavathi Centre, SPSR Nellore District.

పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024**దికి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్‌ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 46 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Buchireddypalem, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Thiruveedhula Kartheek**
and 3 Others ... Opponents.

Notice

To,
Opp-1.**Thiruveedhula Kartheek,**S/o **Rama Krishna Prasad,** Occ: Police Constable, GRP Guntakal, Govt. Railway Police Station Nellore, SPSR Nellore District, resident at Damagunta, Gamalla Palem-524316, Kodavalur Mandal, SPSR Nellore District.
Opp-2. **Chilakapati Suresh Kumar,** S/o **Venkateswarlu,** Occ: Police Constable, GRP Guntakal, Govt. Railway Police Station Nellore, SPSR Nellore District., resident at D.No. 7-1-260, Golla Street, Ranganayakula peta - 524001, SPSR Nellore District.
Opp-3. **Nandala Suresh,** S/o **Sankar,** Occ: Police Constable, GRP Guntakal, Govt. Railway Police Station Nellore, SPSR Nellore District., resident at D.No.1-232, Mixed Colony, Leguntapadu, Kovur - 524132, SPSR Nellore District.

పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024**దికి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్‌ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 38 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Buchireddypalem, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Moduru Ramanamma**
and 3 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Moduru Ramanamma,** W/o **Deva Sukumar,** Occ: House Wife., resident at Plot No.G-04, GK Towers, Opp FCI Godowns, Vengalrao Nagar, Kavali Mandal, SPSR Nellore District.
Opp-3. **Moduru Rathan Kumar,** S/o **Deva Sukumar,** Occ: Jr. Asst, ZPP High School, Nellore Rural, SPSR Nellore, resident at Plot No.G-04, GK Towers, Opp FCI Godowns, Vengalrao Nagar, Kavali Mandal, SPSR Nellore District.
Opp-4. **Gudala Narasimham,** S/o **Malakondaiah,** Occ: Record Assistant O/o Executive Engineer, P.R. Division, Kavali, SPSR Nellore District., resident at D.No. 10-38-6/c, Janathapet, North Line, Near Andhra Kesara School, Kavali, SPSR Nellore District.

పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024**దికి వాయిదా వేసియున్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్‌ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

బిట్రగుంట అభివృద్ధికి రూ.500 కోట్లు

ప్రజాశక్తి-బిట్రగుంట : బిట్రగుంట రైల్వే పరంగా అభివృద్ధి కోసం రూ.500 కోట్లు ఖర్చు పెట్టేందుకు సిద్ధమని పిఎసిఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ అన్నారు. పిఎసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడలను శనివారం బిట్రగుంట రైల్వే ఇంగ్లీష్ మీడియం క్రీడా మైదానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిటిల్ ఇంగ్లాండ్‌గా పిలుచుకునే బిట్రగుంట అభివృద్ధి అవసరమైతే ఎన్ని కోట్ల రూపాయల నిధులనైనా ఖర్చు పెట్టడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. వందేభారత్ రెండో ప్రాజెక్ట్, అల్యూమినియం గూడ్స్ కోచ్, సోలార్ ప్రాజెక్టుల బిట్రగుంటలో ఏర్పాటు చేసేందుకు నివేదిక ఇవ్వమని తెలిపారు. బిట్రగుంటలో ఉన్న రైల్వే స్థలం 850 ఎకరాల్లో దాదాపు రూ.500కోట్లు ఖర్చు అవుతుందని, తెలిపా తన సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బిజెపిలో ఉండగా కేంద్రం దృష్టికి బిట్రగుంటకు సంబంధించిన లోకోషెడ్, ఇతర అంశాలను తీసుకెళ్లానని తెలిపారు. ఈ ప్రాజెక్టుల్లో ఏదో ప్రాజెక్టు వస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని, కావలి నియోజకవర్గంలో వేలాదిమందికి జీవనాధారం దొరుకుతుందన్నారు. రైల్వే తనకు పుట్టిన నేల, తన సొంత ఊరికి ఏదోటి చేయాలనే తపనతో ముందుకు వెళుతున్నానని తెలిపారు. పిఎసిఆర్ ట్రస్ట్ కార్యనిర్వాహకులు వెంకటేశ్వర్లు, రైల్వే ఐసిఎఫ్ అధికారి చెన్నయ్య, ఐ.యు, శ్రీనివాసులు, ఐసిఎఫ్ ప్రాజెక్ట్ ఇంజనీర్ చెన్నయ్య, కె.వి రమేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

జనసేనకు ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి-కావలి : సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ్ముల నాగేశ్వరావు, బోయిన రామారావు, దేవరపల్లి కొండయ్య, పోతిరెడ్డి శీనయ్య తదితరులు శనివారం జనసేన పార్టీ కార్యాలయానికి విచ్చేసి, ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్‌కు వారు ప్రభుత్వానికి చేసిన డిమాండ్ల పరిష్కారానికి జనసేన పార్టీ సహకారం కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ సమగ్ర శిక్షా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు గత కొంతకాలంగా వారి ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, హెచ్.ఆర్ పాలసీ, ఉద్యోగ భద్రత కలిపించాలి తదితర డిమాండ్లపై వారి కనీస కోరిక సమ్మె చేస్తుంటే వాళ్లకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వకపోగా గత 3 నెలలుగా జీతాలు లేక అవస్థలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అరాచక ప్రభుత్వం నుండి త్వరలో విముక్తి కలగబోతుందని, ఇచ్చిన వినతిపత్రం కూడా పవన్‌కళ్యాణ్‌కు చేరుస్తామన్నారు. నాయకులు ఆలా శ్రీనాథ్, సుధీర్, మస్తాన్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మాజీ ఎంఎల్ఏ పొనబోయిన చెంచురామయ్య వర్ధంతి జ్ఞాపకార్థం జిల్లా పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి పొనబోయిన చెంచుకిషోర్‌బాబు వారి సతీమణి లక్ష్మి ఆధ్వర్యంలో పొన్నపూడి గ్రామంలోని 100మందికి కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం ప్రతీ సంవత్సరం గిరిజనులకు దుస్తులు పంపిణీ చేస్తామన్నారు. పండగను అందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో బాలబొమ్మ వెంకటేశ్వర్లు, వేణు, తిరగాల శ్రీనివాసులు, ఉడతా సుమన్, బాలబొమ్మ కిషోర్, మునగాల సుబ్రహ్మణ్యం, పొట్టూరు కృష్ణ, ఉడత శ్రీనివాసులు, బాలబొమ్మ రవి, బుల్లిభొట్ల శీను, తాత శ్రీకాంత్, చిట్టిబోయిన నాగార్జున, ఉడత సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు : రంగవల్లుల లోగిళ్లు, పచ్చని తోరణాల వాకిళ్లు, భోగభాగ్యాల భోగితో ప్రారంభమై కమ్మని కనుమతో ముగిసే సంక్రాంతి ప్రతిఒక్కరి నట్టింట సుఖసంతోషాలను నింపాలని వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్మన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆకాంక్షించారు. తెలుగు సంప్రదాయానికి ప్రతీక అయిన ఈ సంక్రాంతి సందర్భంగా వారు జిల్లా ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

రూ.30వేలు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నిత్య అన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు ప్రాంతంలో ఇటీవల మృతి చెందిన ముగ్గురు కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున రూ.30వేలు దాతృత్వం చేశారు. రావులకొల్లు గ్రామంలోని ఎస్‌సి కాలనీలో నివసించే సత్తెనపల్లి పెంచలయ్య ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి ఆ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇదే కోవలో 22వ వార్డు పరిధిలోని పేరారెడ్డిపల్లి బిసి కాలనీలో ఇటీవల మృతి చెందిన కోటకొండ రత్నమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు రూ.10వేలు అందజేశారు. ఐదో వార్డు పరిధిలోని జెఆర్‌పేట వాసులు ప్రస్తుతం టిడ్కో గృహ సముదాయంలో ఉండే దయాకర్‌సింగ్ ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు, ఆత్మకూరు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న పరమేశ్వర్ రెడ్డిని కొనియాడారు. భవిష్యత్తులో ఆత్మకూరు ప్రజలకు ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ట్రస్ట్ సభ్యులు రాంపల్లి ప్రసాద్ రెడ్డి, అశోక్ రెడ్డి, మోహన్ రెడ్డి, మెప్మా ఆర్‌పి పద్మావతి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-కావలి : ముప్పల వెంకటనారాయణ మెమోరియల్ ఆధ్వర్యంలో ఆయన తనయుడు రవీంద్ర, కోడలు హిమబిందులు దివంగత నారాయణ గుర్తింపుగా కావలిలోని రైల్వే రోడ్డు కార్పొరేషన్ బిల్డింగ్ రూమ్ ఆవరణలో శనివారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాల మహిళలు పెద్దఎత్తున పాల్గొని రంగురంగుల రంగవల్లులు తీర్చి దిద్దారు. చూడముచ్చటగా రూపుదిద్దిన రంగవల్లులు ప్రాంగణమంతా వివిధ రూపాల్లో వేసిన ముగ్గులతో నిండగా ఆ ప్రాంతమంతా ముందస్తుగా సంక్రాంతి పండుగ వాతావరణం నెలకొంది. వేసిన ముగ్గులలో ప్రథమ రూ.5వేలు, ద్వితీయ రూ.3వేలు, తృతీయ రూ.2వేలు బహుమతులను అందజేశారు. అలాగే పాల్గొన్న వారి అందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్ నాయుడు, ముప్పల రవీంద్ర, ముప్పల హిమబిందు, సమ్మను వెంకటసుబ్బయ్య, సిద్ధు, పొట్టూరి శ్రీనివాసులు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, దేవరకొండ శీను, సాధు శ్రీధర్, వెంగళశెట్టి కళ్యాణి, పాలడుగు వెంకటేశ్వర్లు, పసుపులేటి బాబురావు, తోకల వెంకటేశ్వర్లు, కొప్పోలు లక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలి

మాట్లాడుతున్న డాక్టర్ అనిల్‌కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేసే విధంగా అలవర్చుకోవాలని మెడికవర్ వైద్యశాల ఎండి డాక్టర్ గుండాల అనిల్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కంచి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో అనిల్ కృష్ణారెడ్డి అందిస్తున్న సేవలు అమోఘమని కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నూరా భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుండాల హనుమాన్ రెడ్డి, కడుముల సుధాకర్ రెడ్డి, కె.వి శేషిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, యానాద్ రెడ్డి, గుండాల భూషణరావు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఉచిత బస్‌పాస్

ప్రజాశక్తి-సీతారామపురం : సీతారామపురం, ఉదయగిరి మండలాలకు చెందిన వికలాంగులకు బస్సు ప్రయాణ సౌకర్యం ఉచిత బస్సు పాసులు ఇవ్వనున్నట్లు వికలాంగుల సేవా సంఘం ప్రతినిధి ఓబులాపురం వెంకట సుబ్బరాజు శనివారం ప్రకటనలో తెలిపారు. ఉదయగిరి సీతారామపురం మండలాలకు చెందిన వికలాంగులు పాస్ కోసం 9492680279, 7337268192, నెంబర్లకు 20వ తేదీలోపు వివరాలను అందించాలన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఉదయగిరి : సర్కిల్ పరిధిలోని మండలాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు జూదాలు ఆడితే చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ గిరిబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఎస్‌.పి. డాక్టర్ కె.తిరుమలేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా పేకాట, కోడిపందేలు, అసాంఘిక కార్యక్రమాలు ప్రోత్సహించడం కోడి పందేలు నిర్వహించినా...పాల్గొన్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు మండల ప్రజలు సంక్రాంతి వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని కొవూరు సిఐ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక ఎస్‌ఐ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

కావలిలో...

ప్రజాశక్తి-కావలి రూరల్ : అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా శనివారం ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వద్ద నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ప్రదర్శన చేసి అనంతరం ఆర్‌డిఒ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఎ.బాలాజీకి వినతిపత్రం అందజేశారు. తదుపరి అంగన్‌వాడీలు ఆందోళన చేస్తున్న శిబిరం వద్దకు వచ్చి వారికి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు చింతాల వెంకట్రావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కరవధి భాస్కర్, టిడిపి నాయకులు జ్యోతి బాబురావు, జనసేన నాయకులు పి సాయి విఠల్ మాట్లాడుతూ మహిళలు రోడ్లెక్కి ఇన్ని రోజులుగా పోరాటం చేస్తుంటే ఇంత దుర్మార్గంగా గతంలో ఏ ప్రభుత్వం పరిపాలన చేయలేదని విమర్శించారు. అంగన్‌వాడీలు ఎన్ని రోజులు ఆందోళన చేసిన వారికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ వెంకయ్య, పాటి భాస్కర్, రావి మాల్యాద్రి, తుమ్మల అంకయ్య, టి మాల్యాద్రి, సిపిఐ నాయకులు కె నాగరాజు, డి దుర్గ బాబు, టిడిపి నాయకులు శ్రీహరి నాయుడు, గుత్తికొండ కిషోర్, కాంగ్రెస్ నాయకులు ఎల్ సురేష్, సిఐటియు నాయకులు పి.తిరుపాలు, వై కృష్ణమోహన్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయలత, రఘురావమ్మలు పాల్గొని మాట్లాడారు.

అంగన్‌వాడీలు, హెల్పర్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : చోటా నాయకుల బెదిరింపులకు భయపడేది లేదని అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ నాయకురాలు శారదమ్మ పేర్కొన్నారు. శనివారం 33వ రోజు అంగన్‌వాడీ వర్కర్ల సమ్మెలో భాగంగా ఇందుకూరుపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి నేతలు తమ అంగన్‌వాడీలను గ్రామాల్లో బెదిరిస్తూ ఉద్యోగం చేయాలని ఒత్తిడి చేస్తే తమ బెదిరింపులకు అంగన్‌వాడీలు భయపడేందుకు సిద్ధంగా లేరన్నారు. తమ కోరికలు నెరవేంతవరకు ఉద్యమాన్ని విరమించుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయినా రాజా, సిపిఎం మండల కార్యదర్శి కోటేశ్వరరావు, గడ్డం అంకయ్య, సిఐటియు నాయకులు చాన్‌బాషా, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

కోవూరులో...

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో జరిగే అంగన్‌వాడీ వర్కర్ల సమ్మెకు కోవూరు ప్రాంతీయ మండలాలు (కోవూరు, కొడవలూరు, విడవలూరు, అల్లూరు) ఆధ్వర్యంలో సంఘీభావాన్ని ప్రకటించి రూ.15వేల విరాళాన్ని అందించారు. ఈ సమావేశానికి అంగన్‌వాడీ ప్రాజెక్ట్ నాయకురాలు ఎల్‌వి శేషమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి కె.నాగిరెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ ఖాజావలి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గంపై ప్రభుత్వం అనుసరించే సరళీకత విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ కొడవలూరు మండల ప్రధాన కార్యదర్శి పి తిరుపాల్, జన విజ్ఞాన వేదిక యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి భాస్కర్ రావు, భారతి, కొడవలూరు, కోవూరు మండల నాయకులు మాలకొండయ్య, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, గౌస్ బాషా, తాటిపర్తి వెంకటేశ్వర్లు, ఇలియాజ్, సిఐటియు నాయకులు గండవరపు శేషయ్య, మారుబోయిన సుబ్బారావు, అఫ్రోజ్‌ఖాన్, తదితరులున్నారు.

ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అంగన్‌వాడీలు సమస్యల కోసం గత 33రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్నా ముఖ్యమంత్రి ఇప్పటివరకు వారి సమస్యలు పరిష్కరించకపోవడంతో శనివారం స్థానిక మున్సిపల్ బస్టాండ్ ప్రాంగణంలో అంగన్‌వాడీలు జగనన్నకు చెబుదాం.. అనే కార్యక్రమానికి కోటి సంతకాల సేకరణ చేపట్టారు. దాదాపు 500మందితో సంతకాల సేకరణ చేపట్టారు. సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్, మండల కార్యదర్శి హజరత్తయ్య, విశ్రాంతి ఉపాధ్యాయులు లక్కు కృష్ణ ప్రసాద్, జన విజ్ఞాన వేదిక నాయకులు హరికృష్ణ, కోటకొండ హరి కిరణ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి రాధమ్మ, పయ్యావుల రామకృష్ణ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

వెంకట సాయితేజ రాష్ట్రస్థాయి అవార్డు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం శ్రీచైతన్య డిగ్రీ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) యూనిట్ -1 ప్రోగ్రాం ఆఫీసర్ పేరూరి వెంకట సాయితేజ రాష్ట్ర ఉత్తమ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా అవార్డు పొందారు. జాతీయ యువజన దినోత్సవం, వివేకానంద జయంతి సందర్భంగా వెలగపూడిలోని సచివాలయంలో 2022-23 సంవత్సరానికి చెందిన రాష్ట్రస్థాయి జాతీయ సేవా పథకం అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎఎస్ అధికారి, కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ పోలా భాస్కర్, ప్రభుత్వ సహాయ కార్యదర్శి వై.వెంకట పతిరావుల చేతుల మీదుగా సాయితేజ ఈ అవార్డు స్వీకరించారు. కేవలం 7సంవత్సరాల నుండి అధ్యాపకుడిగా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా పనిచేస్తున్న సాయితేజ రాష్ట్రవ్యాప్తంగా పలు యూనివర్శిటీలకు చెందిన అధ్యాపకులతో పోటీపడి ఈ అవార్డు పొందడం విశేషం. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ (సచివాలయం -వెలగపూడి) డాక్టర్ పి.అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తమ కళాశాల అధ్యాపకుడు సాయితేజ అవార్డు అందుకోవడంపై కళాశాల చైర్మన్ డాక్టర్ బెజవాడ రవికుమార్, కరెస్పాండంట్ పాపిశెట్టి జానకిరామ్, ప్రిన్సిపాల్ పివి రావులు హర్షం వ్యక్తం చేశారు. సాయితేజను కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, లైవ్స్‌బ్లడ్ వరల్డ్ సంస్థ అధ్యక్షులు కదిరి మధుసూర్య, టీమ్ సేవియర్స్ అధ్యక్షులు నల్లిపొగు ప్రణీత్, గుడ్ హార్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ పసుపులేటి సాయికుమార్ తదితరులు అభినందించారు.

క్రీడలతో మానసికోల్లాసం..

మాట్లాడుతున్న బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందించవచ్చని డాక్టర్ బిఎస్ఆర్ వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ బొమ్మిరెడ్డి తారక్‌నాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటల పోటీలు ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గత 40యేళ్లుగా నుండి క్రీడలను నిర్వహించడం ఎంతో గర్వకారణమన్నారు. అనంతరం ఆయన క్రికెట్ ఆటను బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. క్రీడాకారులను అందించారు. ఆత్మకూరు పట్టణంలోని ఫుట్‌బాల్ క్రీడను ఉమ్మడి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు ఎమ్‌డి సాదిక్ హుస్సేన్ ప్రారంభించారు. వాలీబాల్ క్రీడను మాజీ డివైఎఫ్ఐ నాయకులు కోడమేకల శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక బస్టాండ్ ఆవరణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం మాజీ పట్టణ కార్యదర్శి ఎం.నాగేంద్ర జెండా ఊపి ప్రారంభించారు. ప్రస్తుత సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు క్రీడాప్రాంగణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎస్.కె.సంధాని వ్యవహరించారు. డివైఎఫ్ఐ నాయకులు నందా శ్రీనివాసులు జెండా వందనం చేశారు. సిపిఎం సీనియర్ నేత జక్కా వెంకయ్య చిత్రపటానికి ఎపి రైతుసంఘం నాయకులు లక్కు కృష్ణప్రసాద్, సిఐటియు నాయకులు జివి శివప్రసాద్ పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఆళ్ల హజరత్తయ్య, ఖాదర్, రిచర్డ్, రాజేష్, శ్రీకాంత్, చక్రి, తదితరులు పాల్గొన్నారు.

పట్టువదలని అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-నెల్లూరు

వీక్షణం

అంగన్‌వాడీలకు హామీలు చేసి అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించడం దుర్మార్గమని, తమకు నమ్మకద్రోహం చేయడం మంచిది కాదని, తక్షణమే ఆర్భాటంగా చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మె దిగ్విజయంగా 33 రోజులు పూర్తి చేసుకుంది. ఇప్పటికే ప్రభుత్వం తమను చర్చల పేరుతో 5సార్లు ఆహ్వానించి హామీలను అమలు చేసేదే లేదంటూ మొండిగా వ్యవహరించిందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు ప్రభుత్వం వేతనం పెంచేంత వరకూ పోరాటం వీడేది లేదని, జీతాలు పెంచిన రోజే తమకు పండుగ అని వైసిపి ప్రభుత్వానికి గట్టిగా తమ వాదనను వినిపిస్తున్నారు. అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావంగా రాజకీయ పార్టీలు సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, టిడిపి, జనసేన, పౌరహక్కుల సంఘం, న్యూ డెమోక్రసీ, ప్రజాసంఘాలు, కార్మికసంఘాలు సంఘీభావం ప్రకటించాయి. ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించని పక్షంలో తాముసైతం ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని హెచ్చరికలు చేస్తున్నారు. తమ సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చేందుకు పండుగ మూడు రోజుల్లో అంగన్‌వాడీలు రాష్ట్రవ్యాప్తంగా తమ కేంద్రాల పరిధిలో ఇంటింటికి వెళ్ళి సంతకాలు సేకరణ చేయాలని నిర్ణయం తీసుకున్నాయి. దాదాపుగా కోటి సంతకాల సేకరణ చేసి తాడేపల్లిలోని సిఎం ప్యాలెస్‌కు తీసుకెళ్లాలని, ప్రభుత్వం స్పందించని పక్షంలో 18వ తేదీ నుంచి అంగన్‌వాడీలు ఆమరణ నిరాహారదీక్షలు చేపట్టేందుకు సిద్ధపడుతున్నారు. ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో అన్న ఉత్కంఠ ప్రజల్లో నానాటికీ పెరిగిపోతుంది. కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభించింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడం, ఓటరు జాబితాను సిద్ధం చేయడం, ఎన్నికల విధులకు ఎంతమంది సిబ్బంది అవసరం, ఏయే విభాగాల నుంచి ఎంత మందిని ఎన్నికల విధులకు వినియోగించుకోవాలో ప్రణాళికలను సిద్ధం చేసుకుంటుంది. ఆ దిశగా వ్యూహాత్మకంగా ఎన్నికల సంఘం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసేందుకు అధికార పార్టీకి చెందిన అభ్యర్థుల జాబితాను పక్కా ప్రణాళిక ప్రకారం ప్రకటిస్తుంది. ఆదే విధంగా టిడిపి, జనసేన పార్టీలు అభ్యర్థుల ఎంపిక వ్యవహారంలో తలమునకలై ఉన్నాయి. జిల్లాలో అధికార పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అభ్యర్థుల జాబితా దాదాపుగా ఖరారు కావడంతో ప్రచార కార్యక్రమంలో పార్టీ శ్రేణులు మునిగితేలుతున్నాయి. ప్రతిపక్ష పార్టీ సైతం తామేమీ తక్కువ కాదన్నట్లు పోటా పోటీగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయకముందే పార్టీలు వ్యూహాలు, ప్రతి వ్యూహాలు రచనలు చేయడంలో బిజీబిజీగా గడిపేస్తున్నాయి. అంగన్‌వాడీలు నిరసన దీక్షలు ఒక వైపు, నాయకుల ప్రచార కార్యక్రమాలు నగరంలో మరో వైపు జోరుగా సాగుతున్నప్పటికీ ప్రజలు మాత్రం తమకేమీ పట్టనట్లుగా సంక్రాంతి పండుగకు నూతన వస్త్రాలు కొనుగోలు చేసేందుకు షాపింగ్ మాల్స్‌కు పరుగులు తీస్తున్నారు. రహదారులు, వస్త్ర దుకాణాలు కిటకిటలాడుతున్నాయి.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

సంక్రాంతి పండుగ సంబరాలు అందరికీ చెందాలనే ఆశయంతో అభాగ్యులైన బాలికలకు దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమని పి.ఎస్.ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి పసుపులేటి సుగుణమ్మ పేర్కొన్నారు. శనివారం శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు బబ్బూరి సురేష్ సౌజన్యంతో అభాగ్యులైన బాలికలకు దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పండుగ వేడుకలను తమ సొంతానికే పరిమితం చేయకుండా శ్రీ సాయి ట్రస్ట్ మాధవి అభాగ్యులైన వారికి అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి కమల్ కుమార్, లక్ష్మి, కామాక్షి, సంపూర్ణమ్మ, కుట్టు శిక్షణ మహిళలు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మర్రిపాడులో...

గిరిజనులకు చీరలు అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలకేంద్రంలోని జెసిఎస్ కార్యాలయంలో మండల సచివాలయాల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, చిలకపాడు సర్పంచ్ రమాదేవి ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి 51వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. 100 అడుగుల ఎత్తులో ఎయిర్ బెలూన్ ఎగురవేశారు. అనంతరం నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ వైసిపి కన్వీనర్ శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో జన్మదిన వేడుకలను నిర్వహించారు. వైసిపి కన్వీనర్ సుబ్బిరెడ్డి, జిల్లా మైనారిటీ విభాగం సెక్రటరీ మౌలాలి, జిల్లా రైతు విభాగం సెక్రటరీ రవీంద్ర బాబు, సేవాదల్ సెక్రటరీ నారాయణ స్వామి, ఏపిలికుంట, పొంగూర్ కండ్రిక, పిఎన్‌పల్లి, చుంచులూరు, సర్పంచ్‌లు నారాయణ రెడ్డి, గుర్రం తిరిపాలు, చిన కొండయ్య, ప్రసాద్, చింతగుంట రామ కృష్ణారెడ్డి కాసిరెడ్డి, మీరావలీ, కార్యకర్తలున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మెట్టప్రాంత ముద్దుబిడ్డ, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న నిత్య కృషీవలుడు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆత్మకూరు పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మేకపాటి విక్రమ్‌రెడ్డి పేరున ప్రత్యేకపూజలు నిర్వహించారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, జెసిఎస్ కన్వీనర్లు డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, వల్లభనేని రాజేంద్ర నాయుడు, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, తదితరులు ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి పేరున ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం యువజన విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అండ్రా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన విభాగం నాయకులు నోటి వినయ్‌కుమార్ రెడ్డి, షేక్.మహమ్మద్ రఫీ పట్టణంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో 7, 8 వార్డులలో కౌన్సిలర్లు నౌషాద్‌బేగం, పుచ్చలపల్లి రాధిక, ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎంఎల్‌ఎ మేకపాటి పేరిట ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎస్‌టి కాలనీ వాసులకు చీరలు పంపిణీ చేశారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, ఇందూరు వెంకటరమణారెడ్డి, వెంకటరత్నం, బాల అంకయ్య, హరికిషోర్ రెడ్డి, గడ్డం శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి జన్మదిన సందర్భంగా మండల వైసిపి యువజన విభాగం అధ్యక్షుడు కేతుబోయిన రమేష్, ఆధ్వర్యంలో ఎ.ఎస్.పేట నుండి ఆత్మకూర్ బైపాస్‌లో ఉన్న శ్రీ అభయ ఆంజనేయస్వామి, దేవాలయం వరకు యువతతో శుభాకాంక్షలు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆంజనేయ స్వామి సన్నిధిలో మళ్లీ ఆత్మకూరు ఎంఎల్‌ఎగా విక్రమ్ రెడ్డి గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న యువత, డి.మహేష్, షేక్.అలీమ్, జె.ప్రసాద్, గని, అలియాస్ అల్లుడు, నాయకులు పాల్గొన్నారు.

పందెంరాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల పరిధిలోని అన్నగారిపాలెం ఫారెస్ట్ ఏరియాలో శనివారం సాయంత్రం కోడిపందేలు ఆడుతున్న పందెంరాయుళ్లను పోలీసులు అరెస్టు చేశారు. సమాచారం మేరకు రూరల్ సిఐ కె.శ్రీనివాసరావు వారి సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. కోడి పందేలు ఆడుతున్న ఆరుగురిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి ఏడు కోళ్లు, రూ.13500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No. 515 / 2019

వెన్నపూస మాలకొండయ్య - వాది
-Vs-
వెన్నపూస చిన ఓబులు మరియు వగైరాలు - ప్రతివాదులు

To,
D4- **చాగం వెంకటమ్మ,** W/o **చిన మాలకొండయ్య,** R/o తిమ్మారెడ్డిపాలెం గ్రామం, లింగసముద్రం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

అయ్యా,
పై నెంబరు దావాలోని పరిహారం డిక్రీకోరి మీ మీద వాది దావా దాఖలు చేసియుండుట వలన మీరు స్వతహాగా గానీ, మీ నుంచి సంపూర్ణముగా సంజాయిషీ పొందిన లాయర్ ద్వారా గానీ సదరు దావా ప్రత్యుత్తరములు చెప్పగలందులకు **తే24-01-2024దిన** వాయిదా వేయబడి ఉన్నది. కావున పై తేదీన **ఉదయం గం॥ 10.30 నిమిషములకు** పై కోర్టువారి ఎదుట హాజరై మీ సంజాయిషీని వ్రాతమూలకంగా తెలుపుకొనవలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీ యందు మీరు హాజరు కాకుండా తప్పినయెడల మీ పరోక్షమందు పై దావాను తీర్మానించెదరు.

వాయిదా: **24-01-2024**
(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
వాది తరపు అడ్వకేట్స్
కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 109 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Kolagani Venkateswara Rao** and 4 Others ... Opponents.

Notice

To,
Opp-2. **Kolagani Penchalaiah,** S/o **Penchalaiah,** Occ: School Assistant, V.N.R.Z.P.P. High School, Mahimalur, Atmakur Mandal, SPSR Nellore District. resident at L1G1/349, Kallurupalli, Housing Board, SPSR Nellore District.
Opp-4. **Mohammed Razia Begum,** W/o **Usman Ali Khan,** Occ: Attender / Ward Attender, AO DMHO Nellore Department, SPSR Nellore District., resident at 8th Street, Podalakur Road, Sarie Angadi, SPSR Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024దీ**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 54 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Buchireddypalem, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Narike Penchalaiah** and 3 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Narike Penchalaiah,** S/o **Chinnaiah,** Occ: Police Constable, Nellore Rural Police Station, SPSR Nellore District., resident at 1, Harijanawada, Yepur, Rapur, SPSR Nellore - 524408, Andhra Pradesh.
Opp-2. **Kaki Sridhar,** S/o **Pullaiah,** Occ: Police Constable, Nellore Rural Police Station, SPSR Nellore District., resident at Venkatachalam Road, Opp. Government Hospital, Muthukuru - 524344, SPSR Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024దీ**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 33 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Buchireddypalem, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Miriyala Murali** and 3 Others ... Opponents.

Notice

To,
Opp-3. **Aari Siva Kumar,** S/o **Veera Bhadraiah,** Occ: Police Constable AR Platoon -11, Nellore City-524001., resident at Near Petrol Bunk, Nagulavaram raod, Golagamudi Village - 524321, Nellore Rural Mandal, SPSR Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024దీ**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 52 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Shaik Inthiyaz Ahmed** and 3 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Shaik Inthiyaz Ahmed,** S/o **Munwar Ahmed,** Occ: Chicken Shop, resident at D.No. B-5-85, Kalid Mazil, Maseed Street, Guntakatta, Damaramadugu, Buchireddy palem - 524137.
Opp-2. **Shaik Munwar Ahmed,** S/o **Khadar Basha,** Occ: Hindi Pandit (L.P.Hindi), M.P.P.U.P School, Kanisiripalem, Buchireddy palem, Nellore District. resident at D.No. B-5-85, Kalid Mazil, Maseed Street, Guntakatta, Damaramadugu, Buchireddypalem - 524137.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024దీ**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 111 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Kavali, SPSR Nellore District. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Shaik Rahamathulla** and 2 Others ... Opponents.

Notice

To,
Opp-2. **Chipinapi Ravi,** S/o **Venkata Rathnam,** Occ: Postal Executive (Asst), Kavali Post Office, Kavali, SPSR Nellore District. resident at Manubolupadu, Dagadarthi Mandal-524240, Nellore District, Andhra Pradesh.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024దీ**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

Before The Honourable Deputy Registrar of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 41 of 2023

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City. Rep.by its Legal Officer, **Shaik Alli Babu,** Being authorized person ... Disputant.

Versus

1. **Kattubadi Shekun** and 8 Others ... Opponents.

Notice

To,
Opp-3. **Sarvepalli Suresh Babu,** S/o **Chinna Bujjaiah,** Occ: Police Constable, APSP Battalion.9. Venkatagiri-524132, Chittoor District., resident at D.No. 1-7-102, Church Road, Harijanawada, Kovur-524137.
Opp-5. **Daggolu Danial Babu,** S/o **Suvarna Raju,** Occ: Junior Line Man, Northraju palem-524366, Kavali, APSPDCL, SPSR Nellore District. resident at D.No. 2-7-223-1, Kovur-524137, SPSR Nellore District.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే30-01-2024దీ**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకి నాగరాజు, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **96406 49847**

నారాయణకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

వైసిపికి ఓటు వేసి తప్పు చేశాం..!

మాజీమంత్రి నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

గతంలో వైసిపికి ఓటు వేసి పెద్ద తప్పు చేశాం. ఈసారి టిడిపి ఓటేసి గెలిపించి తీరుతామని ప్రజలు తెలుపుతున్నారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. బాబుష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా... 50, 4 డివిజన్లు...బుజ్జమ్మ రేవు, పొర్లు కట్ట, ధీనదయాల్ నగర్ తదితర ప్రాంతాల్లో శనివారం ఆయన పర్యటించారు. డివిజన్లలోని ఇంటింటికెళ్లి... టీడీపీ హయాంలోనే జరిగిన వివరిస్తూ...ఈ ఐదేళ్లలో వైసీపీ చేసిన, అరాచకాలు, దౌర్జన్యాలు అభివృద్ధి శూన్యం విషయాలను ప్రజలకి తెలియజేశారు. డివిజన్లో పర్యటిస్తుండగా...ఓ నిరుపేద చిరు వ్యాపారి...కోరిక మేరకు...తోపుడు బండిని అందచేశారు. అదే విధంగా... సంక్రాంతి పండుగను పురస్కరించుకొని...డివిజన్లోని 200 మందికి పైగా నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. దీంతో నిరుపేదలందరూ...ఆయనకి ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలియజేస్తూ...సార్ మీకు మేము అండగా ఉంటామంటూ హామీ ఇచ్చారు.అనం తరం నారాయణ మీడియాతో మాట్లాడారు. ముందుగా నెల్లూరు ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏ డివిజన్ కెళ్లినా...ప్రజల స్పందన అనూహ్యంగా ఉందన్నారు. ఈ డివిజన్లలో చిన్న చిన్న పనులు చేసుకుని నిరుపేదలు జీవిస్తున్నారని తెలిపారు. డెవలప్ మెంట్ అంటేనే టీడీపీలోనే జరిగిందన్న విషయాన్ని వారే నాకు గుర్తు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సారి వచ్చేది మీ ప్రభుత్వమేనని చెబుతుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. 2024లో వైసీపీ ప్రభుత్వానికి శాశ్వతంగా చమరగీతం పాడేస్తామని...మిమ్ముల్ని ఖచ్చితంగా గెలిపించుకొని తీరుతామని అనడం సంతోషంగా ఉందన్నారు.

టీడీపీ ప్రభుత్వంలో... కరెంటు బిల్లు ఒక్క సారి కూడా పెంచలేదని... వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సార్లు చార్జీలు పెంచి నిరుపేదల మీద భారాన్ని మోపిందని ఆరోపించారు. . ఈ ప్రభుత్వం వచ్చాక...రాష్ట్రంలో అభివృద్ధి శూన్య మని తెలిపారు. దీని కారణంగా...యువతకు ఉద్యోగాలు రావని...ప్రజల ఆర్థిక పరిస్థితి పెరగదన్నారు. 2014 నుంచి 2019 వరకు నెల్లూరు నగరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. దీంతో... ప్రజల ఆస్తి రెండు, మూడు రెట్లు పెరిగిందన్నారు. 2019 నుంచి 2024 వరకు అసలు అభివృద్ధి అన్న మాటే లేదన్నారు.

2024లో ఖచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని. .పెండింగ్లో ఉన్న పనులన్నింటిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సంగం బ్యారేజీ నుంచి రూ. 550 కోట్లతో వాటర్ లైన్ వేయించామన్నారు. కాని ఎలక్షన్ కోడ్ రావడంతో...చివరిలో ఆ ప్రాజెక్ట్ ఆగిపోయిందన్నారు. వైసీపీ ప్రభుత్వం దానిని విస్మరించి దన్నారు. అందువల్లే సుమారు పది డివిజన్లో మురద నీళ్ల వస్తున్నాయన్నారు. అధికారంలోకి రాగానే...ఫస్ట్ ఈ ప్రాజెక్టే నే పూర్తి చేసి... ప్రజలందరికి స్వచ్ఛమైన నీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

'వైసిపిని శాశ్వతంగా ఇంటికి పంపాలి'

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

రాబోయే ఎన్నికల్లో...వైసీపీ ప్రభుత్వాన్ని శాశ్వతంగా ఇంటికి పంపడమే మన లక్ష్యమని, ఇందు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని మాజీ మంత్రి పొంగూరు నారాయణ టీడీపీ ముఖ్య నేతలకు సూచించారు. నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీలోని క్యాంపు కార్యాలయంలో టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌లతో కలిసి ఆయన 28 డివిజన్లకు సంబంధించి టీడీపీ నాయకులు, ప్రెసిడెంట్లతో సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. అనంతరం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, 2024 ఎన్నికల్లో ఎలా పని చేయాలి... ఇలా పలు కీలక అంశాలతో టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం తోపాటు... వైసీపీ వైఫల్యాలు, అరాచకాలను తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ... ఇక మనకి ఉండేది చాలా తక్కువ రోజులేనని... ఈ రానున్న రోజులు ఎంతో కీలకమన్నారు. వైసీపీ అరాచకాలను, వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రస్తుతం టీడీపీ, జనసేన పార్టీలకు ప్రజల్లో మంచి ఆదరణ ఉందన్నారు. ఇప్పటికే ప్రజల్లో వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చేసిందని...ఇదే మనకి మంచి సమయమన్నారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ...వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు. డివిజన్లో ఏ ఇంటికెళ్లినా... ఈ సారి టీడీపీకే ఓటు వేస్తామని...నారాయణను గెలిపించుకుంటామని చెబుతుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. 2024ల వైసీపీ ఓటమి డిసైడ్ అయిపోయిందని ఎద్దేవా చేశారు. టీడీపీ - జనసేన గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పిటిసి ముప్పాళ్ల విజేతరెడ్డి, నారాయణ విద్యాసంస్థల జిఎం విజయభాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీమంత్రి నారాయణ

సంక్షేమ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు అధికారులకు సూచించారు. వికసిత భారత సంకల్ప యాత్రలో భాగంగా స్థానిక 35వ డివిజన్ పొదలకూరు రోడ్డులోను,16వ వార్డు స్థానిక చిల్డ్రన్ పార్కు వద్ద ఆంజనేయస్వామి ఆలయం మందిరం వద్ద కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రచార వాహనం, శిబిరాల ద్వారా అవగాహనా క్యాంపులను శనివారం నిర్వహించారు. క్యాంపులలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం, అవగాహన, అర్హులైన వారికి రిజిస్ట్రేషన్, ఆధార్ అప్డేట్, పి.ఎం స్వనిధి పథకం, ముద్ర లోన్, బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలు తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించామని తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమ వ్యక్తిగత అనుభవాలను క్యాంపుల ద్వారా పంచుకున్నారని వెల్లడించారు. స్వాగత, ఉత్సవ కమిటీ, కల్చరల్ కమిటీలను ఏర్పాటు చేసి ఆయా బందాల ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ వరకు నగర పాలక సంస్థ పరిధిలో 8 ప్రాంతాల్లో శిబిరాలను ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై పరిపూర్ణమైన అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో సంకల్ప యాత్ర కన్వీనర్లు రాధా కష్ణ గౌడ్, రవి శంకర్, అశోక్, రాజేశ్వరి, స్థానిక వైసిపి నాయకులు యాకసిరి శరత్ చంద్ర, సెక్రటరీ హేమావతి, ఇంజనీరింగ్ ఏ.ఈ చాణక్య, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఇతర నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

జనసేన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్:

జనసేన పార్టీ సిటీ నిర్దేశకులు వేములపాటి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నెల్లూరు సిటీలో వీఆర్సి గ్రౌండ్ లో మన ఊరు మన ఆట అనే కార్యక్రమంలో భాగంగా శనివారం వీర మహిళలు ముగ్గుల పోటీ నిర్వహించి, ప్రథమ, ద్వితీయ,తతీయ బహుమతులను ప్రదానం చేయడమే గాక పోటీలో పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సాంప్రదాయాలను, సంస్కతులను కాపాడడం అనేది జనసేన పార్టీ ముఖ్యమైన ఏడు సిద్ధాంతాల్లో ఒకటి.సంక్రాంతి పండుగంటేనే శతకోటి వేడుకలు వాటిని స్మరింప చేస్తూ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మన ఊరు మన ఆట అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.పనికిరామలిన పీడలను పనికిరాని పార్టీలను, నాయకులను భోగి లో తోసి కొత్త శోభతో సంక్రాంతి వేడుకలు జరుపు కుంటూ కొత్త నాయకులను ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరుకుంటున్నాను. . కార్యక్రమంలో ప్రథమ బహుమతి మిక్సీ, ద్వితీయ బహుమతి గ్యాస్ స్టవ్, తతీయ బహుమతులు కుక్కర్ ప్రదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ సతీమణి గునుకుల విజయలక్ష్మి, జనసేన వీర మహిళలు నగరం హైమావతి, కష్ణవేణి, హసీనా, ప్రవల్లిక, సుజా, సుభాషిణి, జనసేన సీనియర్ నాయకులు ఏటూరు రవికుమార్, కృష్ణారెడ్డి, హరి రెడ్డి, ఈగి సురేష్, కాకు మురళి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

'కమీషన్లకు 'సోమిరెడ్డి' కక్కుర్తి'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కమీషన్లకు కక్కుర్తిపడి రైతులను నట్టేట ముంచారని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. శనివారం మండలంలోని తోటపల్లి పంచాయతీలో మంత్రి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ డైరెక్టర్ ఈదూరు రామాచార్యులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి గోవర్ధన్ రెడ్డి మాజీ మంత్రి చంద్రమోహన్ రెడ్డిపై ఘాటు విమర్శలు సంధించారు.మాజీ మంత్రి సోమిరెడ్డి రాజకీయం అవినీతిమయమని పేర్కొన్నారు. మిల్లర్ల వద్ద కమీషన్లకు కక్కుర్తిపడి రైతాంగాన్ని నట్టేట ముంచిన ఘనుడు సోమిరెడ్డి అని దుయ్యబట్టారు. వ్యవసాయ శాఖ మంత్రిగా ఆయన హయాంలో ట్రాక్టర్ల వాహనాల కొనుగోలు పంపిణీలో భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు సోమిరెడ్డి పాల్పడ్డారని ఆరోపించారు. సోమిరెడ్డి అవినీతి అక్రమాల గురించి తాను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దష్టికి తీసుకెళ్లానని, అయితే వాస్తవాలు వెలికితీస్తే రైతుల మనోభావాలు దెబ్బతింటాయన్న ఒకే ఒక కారణంతో విచారణ ఆగిందన్నారు. అసైన్డ్‌మెంట్, పి ఓ టి చట్టాలు తెలియని సోమిరెడ్డికి మంత్రి పదవి ఎలా వచ్చిందో అర్థం కావడం లేదన్నారు. పట్టాల పంపిణీ విషయంలో తనపై సోమిరెడ్డి చేసిన చేసిన విమర్శలను మంత్రి కాకాణి తిప్పికొట్టారు. సోమిరెడ్డి నక్కజిత్తుల విమర్శలకు తాను భయపడేది లేదన్నారు. సర్వేపల్లి నియోజకవర్గానికి సోమిరెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. పేదవాడికి ఆర్థిక పరిపుష్టి కల్పించేందుకు తమ ప్రభుత్వం దఢ నిశ్చయంతో ఉందని తెలిపారు. తమ ప్రభుత్వం

రైతులను అన్ని విధాల ఆదుకోంటోందన్నారు. రాష్ట్రంలో కనీ విని ఎరుగని రీతిలో సర్వేపల్లి నియోజకవర్గం అగ్రగామిగా ఉంచానని తెలిపారు. 2024 ఎన్నికల్లో వైసీపీని ఆదరించి తిరిగి శాసనసభ్యునిగా తనకు విజయం చేకూర్చాలని కోరారు. వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి చేస్తే, సర్వేపల్లి నియోజకవర్గాన్ని మంత్రి గోవర్ధన్ రెడ్డి సర్వతోముఖాభివృద్ధి చేశారని కొనియాడారు. దీనికి ముందు రూ.23 కోట్ల 75 లక్షల విలువైన అభివృద్ధి పనులను మంత్రి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీ డెయిరీ డెవలప్మెంట్ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ జ్యోతి, జెడ్పిటిసి శేషమ్మ, సహకార బ్యాంకు చైర్మన్ కావలి రెడ్డి హరిచంద్ర రెడ్డి, వైకాపా నేతలు ఇసనాక రమేష్ రెడ్డి, గూడూరు విష్ణు మోహన్ రెడ్డి,తలమంచి సురేంద్రబాబు, వ్యవసాయ శాఖ డిడి సత్యవాణి, ఎంపీడీఓ ప్రత్యూష, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాదెండ్లను కలిసిన జనసేన జిల్లా నేతలు

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్

పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టె వెంకటేశ్వర్లు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు జిల్లాలోని పలు రాజకీయ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. భవిష్యత్తు కార్యాచరణపై నాదెండ్ల మనోహర్ దిశానిర్దేశం చేశారని జిల్లా నాయకులు తెలిపారు.